ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 06 నవంబర్ 2024 , పేజీలు 07


# రోడ్డు పై వేస్తున్న కంచెను అడ్డుకున్న రైతులు,నాయకులు



● చంద్రవెల్లి శివారులోని 145/1, 145/2, సర్వే నెంబర్లు ఈ తంతు
● చెప్పిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు ● రోడ్డుని కాపాడాలని కోరుతున్న నాయకులు

**బెల్లంపల్లి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామ పంచాయతీలోని చంద్రవెల్లి నుండి గురజాల వెళ్లే రోడ్డుకు ఆనుకొని ఉన్న 145/1,145/2 సర్వేనెంబర్ భూమిని ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కొనుగోలు చేసి,దానికి గతంలో ఉన్న కంచెను రోడ్డుపై నుండి కంచ వేస్తుండడంతో చంద్రవెల్లి నాయకులు చిలుముల శ్రీనివాస్,ఎండి రియాజ్, పూదరి గణేష్,గాజెల్లి రాజకుమార్,రాసకొండ శంకర్,రైతులు పుదరి మల్లయ్యులు రైతులు గ్రామస్తులు రోడ్డుపై నుండి కంచ వేయడాన్ని ఆపారు.గత రెండు రోజుల క్రితం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆర్ ఐ వచ్చి వేస్తున్న కంచెను తీసివేసి రోడ్డుకు దూరంగా వేసుకోవాలని సూచించారని నాయకులు రైతులు తెలిపారు.అయినప్పటికీ మంగళవారం మళ్లీ కంచి వేయడానికి ప్రయత్నించడంతో వీళ్లు వెళ్లి అడ్డుకొని కంచె వేయకూడదని రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఫోన్ ద్వారా తెలియజేయడంతో, అతను రాక అతని అనుచరులను పంపి ఇది వేస్తామని, అవసరమైతే మళ్లీ తొలగిస్తామని చెప్పడంతో ఈ కంచ వేయవద్దని రోడ్డుకు దాదాపు పది సీట్ల స్థలం ఉందని రోడ్డుని కబ్జా చేస్తే ఊరుకోమని చెప్పి పనులు ఆపించి వెళ్లిపోయారు.రెవెన్యూ అధికారులకు చెప్పినా కూడా పట్టించు కోవడం లేదని వారు వాపోయారు. ఎన్నో సంవత్సరాల నుండి ఉన్నటువంటి రోడ్డును ఆనుకొని సిమెంట్ ఫోల్లతో వేసే కంచెను ఆపి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ అధికారులు స్పందించాలని కోరడం జరిగింది.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

2 లో



# సమగ్ర ఇంటింటి సర్వేకు ఏర్పాట్లు పూర్తి



❖ సర్వే విజయవంతానికి ప్రజలంతా సహకరించాలి
❖ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

2 లో

## అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

**ఇచ్చోడ నవంబర్ 05 సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని గుండి గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు ఒక పంట చేలో రూపాయలు 15 వేల విలువ చేసే అక్రమ కలప సైజులు నిలువ ఉంచారని అందిన సమాచారం మేరకు ఇచ్చోడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పుండలిక్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టి అక్రమంగా నిల్వ ఉంచిన కలప సైజులను పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ ఎలాంటి కలప అక్రమ రవాణానైనా అరికట్టేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. అటవీఅధికారులం, సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది 24 గంటలు నిర్విరామంగా నిఘా పెట్టి ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాన్కాపూర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నౌసిలాల్, వివేక్ రెడ్డి, జ్ఞానేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.



# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి



**- మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి కృష్ణాదిత్య**

మంచిర్యాల ప్రతినిధి,05నవంబర్ ,సూర్య మేజర్ న్యూస్ :

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి కృష్ణాదిత్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లోగల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు సభావత్ మోతిలాల్, దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, కుమ్రంభీం ఆసిఫాబాద్ అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు లతో కలిసి 2 జిల్లాల సంబంధాల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే క్రమంలో తేమ, తప్ప, తాలు ఇతర అంశాలలో పాటించవలసిన జాగ్రత్తలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, వరి కోత సమయంలో హార్వెస్టర్ నిర్వాహకుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, గోదాములు, టార్పాలిన్లు, గన్నీ సంచులు, తూకం, తేమ యంత్రాలు, ధాన్యం క్లీనర్లు ఇతర అన్ని సదుపాయాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. మిగితా...5లో

సూర్య


# బెల్లంపల్లి అటవి డివిజన్‌లో దేవాపూర్ రేంజ్‌ను కలపాలి

- రెగ్యులర్ ఐ.ఎఫ్.ఎస్ అధికారిని నియమించాలి
- కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి
- ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కమిటి డిమాండ్

**బెల్లంపల్లి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో గల బెల్లంపల్లి అటవీ డివిజన్ ను ఆనుకొని ఉన్న దేవాపూర్ అటవీ రేంజ్ ను బెల్లంపల్లి డివిజన్ లో విలీనం చేయాలని, కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవిశాఖ కన్జర్వేటర్ శాంతారం, అటవిశాఖ జిల్లా కార్యాలయంలో సూపరింటెండెంట్ మల్లయ్య లకు ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి అటవీ డివిజన్ రాష్ట్రంలోనే అన్నింటికన్నా పెద్ద డివిజన్ గా పేరు ఉండేదని,ఈ డివిజన్ లో తిర్యాని, బెల్లంపల్లి, కుష్ణపల్లి, రెబ్బెన, ఆసిఫాబాద్ రేంజ్ లు ఉండేవని,జిల్లాల విభజనలో భాగంగా బెల్లంపల్లి అటవీ డివిజన్ లో గల ఆసిఫాబాద్, తిర్యాని, రెబ్బెన రేంజ్ లు ఆసిఫాబాద్ జిల్లా లోకి చేర్చారని, దీంతో బెల్లంపల్లి డివిజన్ లో నేడు బెల్లంపల్లి, కుష్ణపల్లి రేంజ్ లు మాత్రమే ఉన్నాయని,దీంతో ఈ డివిజన్ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని, కొందరు అధికారులు కావాలని బెల్లంపల్లి అటవీ డివిజన్ ను ఎత్తివేసేందుకు కుట్రపూరితంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు మా పార్టీకి సమాచారం అందిందని, ప్రస్తుతం బెల్లంపల్లి డివిజన్ ను అనుకొని ఉన్న దేవపూర్ అటవీ రేంజ్ ఇక్కడకు 35 కిలోమీటర్ల దూరాన గల మంచిర్యాల అటవీ డివిజన్ లో ఉండడంతో వివిధ పనుల రీత్యా మంచిర్యాలకు అటవీ ఉద్యోగులు,



సిబ్బంది వెళ్లాలంటే తీవ్ర ఆర్థిక వ్యయప్రయాసలతో పాటు సమయం కూడా వృధా అవుతుందని ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి బెల్లంపల్లి డివిజన్లో దేవపూర్ రేంజ్ ను విలీనం చేయాలని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పల్లె,పట్టణాల పచ్చదనం, సుందరీకరణ కోసం కోనో కార్పస్ మొక్కలను రోడ్లకు మధ్యలోని డివైడర్ లలో,పల్లె, ప్రకృతి వనాలలో, విద్యాలయాలలో తదితర స్థలాల్లో ఈ మొక్కలను నాటారని,వృక్ష శాస్త్రజ్ఞుల సైతం వీటివల్ల ఆస్తమా,చర్మ వ్యాధులతో పాటు ఇతర జబ్బులు వస్తాయని, భూగర్భ జలాలు కూడా అడుగంటుకు పోతాయని,ఇవి కొన్నిమీటర్ల లోతుకు వెళ్లడం వల్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజి,పైప్ లైన్,వైరింగ్ సిస్టం లు కూడా దెబ్బతింటాయని,విద్యాలయాల్లో వేలాది మంది విద్యార్థులు ఉంటారని,వెంటనే వీటిని తొలగించాలని, పైన పేర్కొన్న విషయాలలో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. లేనియెడల ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారులు సమన్వయంతో పని చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అధికారులకు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కౌటాల మండలం సాండ్ గాం గ్రామ రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి ఖరీఫ్ వరి





ధాన్యం కొనుగోలుపై రైతులు, వ్యవసాయ, విస్తరణ అధికారులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సహకార శాఖ అధికారులతో నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 34 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈనెల 15వ తేదీ తరువాత దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వివరాలను ఆ ప్రాంత రైతులకు సమాచారం తెలియజేయాలని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తప్ప, తాలు, ప్రేమ లేకుండా నిబంధనల ప్రకారం తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి ఒక క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున క్వాలిఫైయర్ మిషన్ ద్వారా నిర్ధారించిన సన్న రకం ధాన్యానికి బోన చెల్లించడం జరుగుతుందని, ఇట్టి యంత్రాలపై వ్యవసాయ విస్తరణాధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన తాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని, ధాన్యం తూకం అయిన తర్వాత వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి జొన్నరకం ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాలైన వాంకిడి, హడ్కలి, వెంకట్రావుపేట, గూడెం వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేకు ఏర్పాట్లు పూర్తి

## - సర్వే విజయవంతానికి ప్రజలంతా సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేటి నుంచి ( బుధవారం ) జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వేను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సర్వే నిర్వహణకై 637 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులతో సహా మొత్తం 1914 మంది ఎన్యుమరేటర్ లతో కూడిన బృందాలు 396 గ్రామ పంచాయితీల ఆవాసాలలోని ప్రతి ఇంటిని సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. 1812 ఎన్యుమరేషన్ బ్లాకుల్లో సర్వేను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు నిర్వహించిన సర్వే వివరాలను పరిశీలించడానికి 191 మంది సూపర్వైజర్లను నియమించినట్లు పేర్కొన్నారు. సర్వేలో భాగంగా ప్రజలందరి నుంచి సామాజిక,ఆర్థిక,విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల తదితర వివరాలను సేకరించనున్నట్లు తెలిపారు. రేపటి నుంచి ఈ నెల 8వ తేదీ వరకు సర్వేకు సంబంధించి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపట్టి, ఆ వెంటనే 15 నుంచి 17 రోజుల వ్యవధిలో సమగ్ర ఇంటింటి సర్వేను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసమై ప్రజలంతా తమ ఆధార్, రేషన్, పట్టా పాస్ బుక్ తదితర గుర్తింపు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఇంటి యజమాని అందుబాటులో లేకపోతే ఇతర కుటుంబ సభ్యులు గుర్తింపు పత్రాలను సర్వే బృందానికి సమర్పించవచ్చని తెలిపారు. సమగ్ర సర్వేపై పూర్తి వివరాలకు తాహసిల్దార్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నంబర్ ని సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని ప్రజలంతా సమగ్ర ఇంటింటి సర్వేకు పూర్తి సహాయ సహకారాలు అందించి సర్వేను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## బడి పిల్లలకు ఉచిత మినరల్ వాటర్

**ఇచ్చోడ నవంబర్ 05 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలోని బడి పిల్లలకు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా సురక్షిత త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న జై హనుమాన్ మినరల్ వాటర్ యజమాని గంగాధర్ మంగళవారం రోజు నుండి ప్రతిరోజు బడి పిల్లలకు ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేసినందుకు ముందుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు కాబట్టి త్రాగునీరే జీవనాధారం కాబట్టి అందులో సురక్షిత నీరు ఉండాలని మా వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో బడి పిల్లలకు ఈరోజు నుండి ప్రతిరోజు ఉచితంగా మినర్ వాటర్ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు బాబు లాల్,ఉపాధ్యాయులు ధర్మీరాం, అంబర్ సింగ్ ఏం డి ఏం సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.



## రైతు విగ్రహా ఆవిష్కరణకు మున్నూరు కాపులు తరలిరావాలి

**కడెం,నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :**

మున్నూరు కాపు కులస్తులు రైతు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖానాపూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు కోరారు... కడెం మండలంలో లింగాపూర్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు రైతులను కలిసి ఈనెల 10న ఉదయం 11 గంటలకు ఖానాపూర్ లో విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని,రైతు విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ మున్నూరు కాపు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కడెం,నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :
కడెం మండలంలోని అంబారీ పేట్,నవాబ్ పేట్,మద్దిపడగ నచ్చన్ఎల్లపూర్, ఎలగడప గ్రామాలలో ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం పీఏసీఎస్ చైర్మన్ రామదుగు శైలజ రమేష్ లు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వద్దను కొనుగోలు కేంద్రాలలోనే ఇవ్వాలని , నిర్వాహకులు రైతులకి ఎలాంటి ఇబ్బంది కాకుండా చూడాలని అన్నారు. అదే విధంగా మండలంలోని మాసాయిపేట గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మండల తహసీల్దార్ సుజాత రెడ్డి ,ఆర్ ఐ తక్కనలు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, గోళ్ళ వెంకటేష్, సీఈఓ రాజేందర్,మాజీ ఎంపీటీసీలు తిరుపతి, రమేష్, నాయకులు ముస్కు రాజు,టి రమేష్,రెంకల శ్రీనివాస్,లచ్చన్న, మహేందర్ బొడ్డు గంగన్న,దుర్గం రాజేష్,ఇందూర్,తరి శంకర్,సలీమ్,రహీం,రాజన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల జిల్లా బ్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బందెల మురళి



బెల్లంపల్లి, నవంబర్ 5,
సూర్య మేజర్ న్యూస్:
మంచిర్యాల జిల్లా బ్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బందెల మురళి, ఉపాధ్యక్షులుగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎండి తాజుద్దీన్, కోశాధికారిగా ఎండి సర్వర్ మియా, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా రాజమౌళి, గౌరవ అధ్యక్షులుగా యశ్వంతరావు, సలహాదారునిగా పీర్ మహమ్మద్, సలీంలను ఎన్నుకోవడం జరిగింది.

## తెలుగు భాషపై శిక్షణ

తిర్యాణి నవంబర్5 సూర్య మేజర్ న్యూస్
తిర్యాని మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలల ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ తెలుగు



భాషా పై మంగళవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులలో తెలుగు బాషా సామర్థ్యాల పెంపుదల కోసం శిక్షణ జరిగింది. విద్యార్థుల మౌళిక బాషా అభివృద్ధి, ధ్వని గుర్తింపు మరియు ధ్వని గుర్తింపు లో అక్షరములను కలుపుట అలాగే విడగొట్టుట ,అక్షర గుర్తింపు, పఠన కృత్యాలు ఉపాధ్యాయులకు వివరించారు.పిల్లలకు చదవడము, రాయడం, చదివింది అర్థం చేసుకోవడం ,అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా ప్రశాంత్ కుమార్,మాధురి,25 పాఠశాలల ఉపాధ్యాయులు, రూమ్ టూ రీడ్ సంస్థ బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ మండల యూత్ కమిటీ ఎన్నిక

చింతలమానేపల్లి, నవంబర్ 5, సూర్య మెజర్ న్యూస్
భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో భారత



రాష్ట్ర సమితి సిర్పూర్ నియోజకవర్గం యూత్ కన్వీనర్ కాశి పాక రాజు ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఓటింగ్ విధానం ద్వారా ఎన్నుకోబడిన ఈ ప్రక్రియలో మండల యూత్ అధ్యక్షులుగా బండా శేఖర్ యాదవ్ , ఉప అధ్యక్షులుగా సోయం తిరుపతి, సెక్రెటరీగా పున్నపురెడ్డి తిరుపతి , ట్రెజరరీగా దందేర గణేష్, వడాయి శ్రీకాంత్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ ప్రక్రియ నిష్పక్షపాతంగా ప్రత్యక్ష ఓటు విధానం ద్వారా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## ప్రకృతి అందాలను తిలకించిన స్లేట్ విద్యార్థులు

జన్నారం, నవంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :
కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని జన్నారం రేంజ్ అల్లినగర్, దొంగ పల్లి అటవీ ప్రాంతంలో గల గ్రామాలలో జన్నారం స్లేట్ హైస్కూల్ విద్యార్థులు పర్యటించారు. అడవి అందాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల గిరిజనులకు అధికారులు దుప్పట్లు పంపిణీ చేయగా, స్లేట్ విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు, స్లేట్ హై స్కూల్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, ఇప్పుడు రేంజ్ ఆఫీసర్ తిరుపతి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, బీట్ ఆఫీసర్ భోజన్న, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ భానుచందర్, స్లేట్ హైస్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## నోటిఫికేషన్ పేరిట నిరుద్యోగులతో చెలగాటం

బెల్లంపల్లి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:
రాష్ట్ర ప్రభుత్వం , మహాసర్బ్ ఎంహెచ్ఎస్ఆర్బీ నోటిఫికేషన్ పేరిట నిరుద్యోగులతో చెలగాటం ఆడుతుందని నిరుద్యోగులు ఆరోపింస్తున్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సరైన ప్రిపరేషన్ సమయం ఇవ్వడం లేదన్నారు. నెలరోజులు సమయం మాత్రమే ఇచ్చారని, కనీసం రెండు నెలల సమయం ఇవ్వాలన్నారు. అప్లికేషన్ లో సరైన ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వకుండా అభ్యర్థులను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. వాస్తవానికి ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ అడిగినప్పుడు ఏదైతే వర్కింగ్ ప్లేస్ ఉందో అక్కడ మాత్రమే ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ అడగాలి కానీ హెడ్ ఆఫ్ ద సొసైటీ అడగడం, సొసైటీ అధికారి రిజెక్ట్ చేశారని అన్నారు. తద్వారా 20 శాతం వెయిటేజ్ మార్కులు అభ్యర్థులు కోల్పోతున్నారన్నారు. వర్క్ ఎక్స్పీరియన్స్ ఉన్నప్పటికీ కొంతమంది అభ్యర్థులు ఉన్నతాధికారుల అవగాహన లోపం వల్లనే ఇది జరిగిందన్నారు.దీని ద్వారా అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. గతంలో కూడా వర్క్ ప్లేస్ నుండి సర్టిఫికెట్ పెట్టినప్పటికీ రిజెక్ట్ చేశారన్నారు. దీని వల్ల కొంతమంది ఉద్యోగ అవకాశాన్ని కోల్పోయారని అన్నారు. ఇప్పటివరకు ల్యాబ్ టెక్నీషియన్ అభ్యర్థులకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వలేదని, ఇతర నర్సింగ్ అభ్యర్థులకు మాత్రమే ఎడిట్ ఆప్షన్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే నోటిఫికేషన్ అయినప్పటికీ అప్లికేషన్ విధానంలో వేరియేషన్లు చూపెడుతూ సమస్యలకు గురి చేస్తున్నారని, ఈ నోటిఫికేషన్కు సరైన ఈమెయిల్ అడ్రస్ లేదని,నోటిఫికేషన్ సమస్యలను అందించడానికి టోల్ ఫ్రీ నెంబర్ కూడా పనిచేయడం లేదన్నారు.చాలాసార్లు ఈమెయిల్ అడ్రస్కి ప్రస్తావనం పంపినామని, టోల్ ఫ్రీ నెంబర్కి ఫోన్ కాల్స్ చేసినా ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ప్రస్తుతం ఉన్నత అధికారుల పరిస్థితి ఇలా ఉందని అన్నారు. కనీస సమయం ప్రిపరేషన్కి ఇవ్వాలని, వర్క్ ఎక్స్పీరియన్స్ ఉన్నప్పటికీ కొంతమంది సమయ భావం వలన సర్టిఫికెట్ అప్లోడ్ చేయలేకపోయారని,తప్పకుండా ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

## గాదిలి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు

నేరడిగొండ: నవంబర్ 5,సూర్య మేజర్ న్యూస్ :
మండలంలోని గాజిలి గ్రామంలో వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పడి చేశారు. వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. చుట్టుపక్కల ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. దోమలతో డెంగ్యూ, మలేరియా,వ్యాధులు వస్తాయని దోమల నివారణకు తగజారి జాగ్రత్త తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ శిబిరంలో హెచ్ ఇఓ పవర్ రవీందర్ సూపర్వైజర్ సంతోష్, హెచ్ ఏ సాయన్న ఆశ, సిడం భానుప్రియ రోగులు ఉన్నారు.



## రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటి తాశీల్దార్

బెల్లంపల్లి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:
కాసిపేట మండలంలోని దేవాపూర్, లంబాడితండ తదితర ప్రభుత్వ రేషన్ శాపులను మంగళవారం రోజున డిప్యూటి తహశీల్దార్ స్రవంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ, షాపు నిర్వాహకులు సమయపాలన పాటించాలి, వచ్చిన స్టాక్, రోజు వారిగా స్టాక్ వివరాలు, వాటి ధరలు నోటీస్ బోర్డు పై ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే జిల్లా పౌర శాఖ అధికారి, రేషన్ షాపు నిర్వాహకులు వారి మొబైల్ ఫోన్ నంబర్లను సైతం కార్డుదారులకు అందుబాటులో ఉండేలా బోర్డు పై పెట్టాలని తెలియచేశారు. రెండు రోజుల్లోగా నిబంధనల మేరకు ఏర్పాటు చేయకుంటే చర్యలు వుంటాయని అన్నారు. ప్రజా పంపిణీ లో ఎలాంటి అక్రమాలు, పొరపాట్లు లేకుండా పేదలకు సరుకులు అందేలా నిర్వాహకులు చూడాలని సూచించారు.



సూర్య
బుధవారం 05 నవంబర్ 2024

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

# సకాలంలో పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని సకాలంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం, 23వ వార్డు స్టేషన్ రోడ్ కాలనీ, 22 వ వార్డు బూడిదగడ్డ బస్తీ లలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గుర్తించబడిన ఇండ్లు, ఆయా ఇండ్లకు అతికించిన స్టిక్కర్లను బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో భాగంగా గుర్తించిన ఇండ్లలో ఈనెల ఆరవ తేదీ నుండి ప్రారంభం కానున్న కుటుంబ సభ్యుల సర్వే ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరెటర్లు, సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లకు సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ బ్లాక్ లను కేటాయించడం జరుగుతుందని, సూపర్వైజర్ల పర్యవేక్షణలో అన్యుమెరిటర్లు తమ కేటాయించిన ఇండ్లను సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే నిర్వహణలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకొని ప్రక్రియను ఎలాంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యాన్ని దళారులకు

## విక్రయించవద్దు ... కృష్ణ ఆదిత్య

**జన్నారం, నవంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :** ఆరుగాలం కష్టించిపండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అన్నారు.మంగళవారం జన్నారం మండలంలోని మొర్రిగూడ, రేండ్లగూడ గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ఎంతగానో కృషి చేస్తుందని, పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించాలని ఆలోచనతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన ధాన్యానికి వెనువెంటనే ఎలాంటి జాప్యం జరగకుండా డబ్బులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, డిఆర్డిఏ అధికారి కిషన్, జన్నారం ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఐకెపి ఎపిఓ బుచ్చన్న, తదితరులు ఉన్నారు.



# దండారి సంస్కృతిని భావితరాలకు అందించాలి







### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, 5 నవంబర్ ,సూర్య మేజర్ న్యూస్** ఆదివాసీల దండారి (గుస్సాడీ) సంస్కృతిని కాపాడి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో ఎస్. పి. డి. వి. శ్రీనివాసరావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవలక్ష్మిలతో కలిసి ప్రభుత్వం అందించిన దండారి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకుని నిర్వహించే దండారి ఉత్సవాలకు ప్రభుత్వం దండారికి 15 వేల రూపాయల చొప్పున అందిస్తుందని, ఆదివాసులు దండారి సంస్కృతిని కాపాడి భావితరాలకు అందించాలని తెలిపారు. జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో 22 దండారీలకు గాను 3 లక్షల 30 వేల రూపాయలు, తిర్యాణి మండలంలో 37 కు గాను 5 లక్షల 55 వేల రూపాయలు, వాంకిడి మండలంలో 30 కు గాను 4 లక్షల 50 వేల రూపాయలు, జైనూర్ మండలంలో 50 కు గాను 7 లక్షల 50 వేల రూపాయలు, కెరమెరి మండలంలో 36 కు గాను 5 లక్షల నలభై వేల రూపాయలు, లింగాపూర్ మండలంలో 20 కు గాను 3 లక్షల రూపాయలు, సిర్పూర్ - యు మండలంలో 41కు గాను 6 లక్షల 15 వేల రూపాయలు, కాగజ్ నగర్ మండలంలో 9 కు గాను 1 లక్ష 35వేల రూపాయలు, రెబ్బెన మండలంలో ఒక్కంటికి 15వేల రూపాయలు, సిర్పూర్- టి మండలంలో ఒక్కంటికిగాను 15 వేల రూపాయలు మొత్తం 37 లక్షల 5 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గుస్సాడి కళ ను ప్రపంచానికి పరిచయం చేసిన కనకరాజు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. జంగుబాయి, జోడేఘాట్, మార్లవాయి ప్రాంతాలలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి జిల్లా యువతకు ఉపాధి అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా జోడేఘాట్ ప్రాంతం ఆధునీకరణకు పర్యాటక మంత్రిత్వ శాఖ 4.8 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో పనులు చేపట్టి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే దండారి ఉత్సవాలను ప్రభుత్వం మరింత వైభవోపేతంగా నిర్వహించేందుకు దండారికి 15వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే సంవత్సరం నగదు మరింత పెంచి అందించే అవకాశం ఉందని, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితారాలకు అందించడం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతి పై వెళ్తున్న అధికారికి సన్మానం



**శ్రీరాంపూర్, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:** ఆర్కే-5 గని మేనేజర్గా పనిచేసి పదోన్నతి పై మందమర్రి ఏరియా శాంతిఖని ఏజెంట్గా వెళ్తున్న అబ్దుల్ ఖాదీర్ని ఎస్ఓటుజిఎం.ఎన్ సత్యనారాయణ మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ, అబ్దుల్ ఖాదీర్ గని మేనేజర్గా పనిచేసే గత రెండు సంవత్సరాలుగా ఆర్కే -5 గనిలో 100% ఉత్పత్తిని సాధించారాని, ఇదే స్ఫూర్తితో శాంతిఖని గనిలో కూడా ఉత్పత్తి లక్ష్యాలను సాధించే విధంగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి , ఏజీఎం ఫైనాన్స్ శ్రీ మురళీధర్ , పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఫుడ్ పాయిజన్తో ఒకరు మృతి

### - రెండు రోజులుగా చికిత్స పొందుతున్న బాధితులు

నిర్మల్ నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లా కేంద్రంలోని గ్రిల్ 9హోటల్ లో ఈ నెల 2న కలుషితాహారం తిని చికిత్స పొందుతున్న వారిలో మధ్యప్రదేశ్కు చెందిన పూల్కలి బైగా(19) అనే యువతి మంగళవారం మృతి చెందింది. బోథ్కు చెందిన సెయింట్ థామస్ సిబ్బంది ఈ నెల 2న నిర్మల్కు వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చారు. చీకటి పడటంతో పట్టణంలోని గ్రిల్ 9 లో చికెన్ భోజనం చేసి తిరిగి వెళ్లారు. అదే రోజు రాత్రి నుంచి పాఠశాలకు చెందిన ఐదుగురికి వాంతులు విరేచనాలు మొదలయ్యాయి. మరుసటి రోజు బోథ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చికిత్స కోసం వెళ్లిన క్రమంలో వైద్యులు ఫుడ్ పాయిజన్గా నిర్ధారించారు. అప్పటి నుంచి మందులు వాడుతున్నా తగ్గకపోగా మంగళవారం పూల్కలి బైగా మృతి చెందింది. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ స్మిత పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# గిరిజన పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు

**- సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ**

**-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**ఆసిఫాబాద్ , 5 నవంబర్, సూర్య మేజర్ న్యూస్**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-





ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులలో 3 మంది విద్యార్థులకు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందించడం జరుగుతుందని, 10 మంది విద్యార్థులకు వివిధ ఆస్పత్రులలో అందించి డిశ్చార్జ్ చేయనున్నారని తెలిపారు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థుల వైద్యం, వారి తల్లిదండ్రులకు ఆహారం ఖర్చులు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ చెల్లిస్తుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, జిల్లా అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తుందని, ఇప్పటి వరకు విద్యార్థులకు 7 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, అత్యుత్తమ చికిత్స, సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల అస్వస్థతకు కారణమైన నీరు, ఆహార నమూనాలను పరీక్షలకు పంపగా త్రాగునీటి పరీక్షలో ఎలాంటి కలుషిత సంకేతాలు లేవని, ఆహారానికి సంబంధించిన పరీక్షా ఫలితం రావలసి ఉందని తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన గిరిజన క్రీడోత్సవాలు



**ఉట్నూర్,నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**

ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురం భీం ప్రాంగణంలో మంగళవారం రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన ఆదిలాబాద్ జిల్లా పార్లమెంటు సభ్యుడు గెడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర స్థాయి అధికారులకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణ చేసిన ప్రజా ప్రతినిధులు జ్యోతి ప్రజలన చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మ భోజ్జు పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు అందులో భగంగా ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి 320కోట్లు కేటాయించిందన్నారు. కవునా గిరిజన విద్యార్థులు జాతీయస్థైలో క్రీడాపోటీల్లో రాణించాలన్నారు. అయితే క్రీడ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 1600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

**ఉట్నూర్ ,నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలోని ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో కనీసం 100 మంది ఆదివాసీ, దళిత పిల్లలకు ఉచిత విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని సామజిక విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రజ్ఞాశీల్ ఉట్నూర్ మండల విద్యాధికారి రాపెల్లి ఆశన్నకు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన ఫీజులు పెంచుకున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అనుమతి లేకుండా నడుస్తున్నా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలకు డివిజన్‌లో 3753 మంది పేర్ల నమోదు

**బెల్లంపల్లి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ లో



ఇప్పటివరకు 3753 మంది గ్రాడ్యుయేట్ల పేర్లు నమోదు చేసుకున్నట్లు బెల్లంపల్లి ఆర్డీవో బి హరికృష్ణ తెలిపారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఇప్పటి వరకు పేర్లు నమోదు చేసుకోని గ్రాడ్యుయేట్లు ఈనెల ఆరో తేదీ వరకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ఏడాది నవంబర్ 1 వ తేదీ కి ముందు కనీసం మూడు సంవత్సరాలు దేశం లోని ఏదైనా యూనివర్సిటీ లో గ్రాడ్యుయేట్ పూర్తిచేసి న వారై ఉండాలని కోరారు. టీచర్స్ ఓటర్లుగా పేరు నమోదు చేసుకునే వారు2024 నవంబర్ 1 వరకు అంటే 2018 నవంబర్ 1 కి ముందు ఆరేళ్ల పాటు ఏదైనా విద్యాసంస్థల్లో సెకండరీ పాఠశాలలో బోధన చేస్తే టీచర్ ఎన్రోల్ మెంట్ చేసే అవకాశం ఉంటుందని ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## ఉట్నూర్ లో లైబ్రరీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఉట్నూర్ ,నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన లైబ్రరీని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మభొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేను స్థానిక విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను సాలువతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని లైబ్రరీ లో దొరికే పుస్తకాలను చదువుకొని జీవితంలో ఉన్నాతంగా స్థిరపడాలన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వం పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమములో ఉపాధ్యాయులు విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.




## వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

**- మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి కృష్ణాదిత్య**

మొదటి పేజీ తరువాయి...

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో రవాణా, ఎగుమతి-దిగుమతిలో హమాలీల నిర్వహణ ఇతర అంశాలపై పర్యవేక్షించాలని తెలిపారు. రైస్‌మిల్లులలో రిజిస్టర్లను స్పష్టంగా నిర్వహించాలని, రైస్‌మిల్లర్లతో ఒప్పందాల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో సన్నరకం, దొడ్డురకం వడ్ల సేకరణకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లర్లలో ధాన్యం అధికంగా ఉన్న సమయంలో గోదాములలో నిల్వ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, వర్షాభావ పరిస్థితులలో రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించబడిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను దాదాపు ప్రారంభించడం జరిగిందని, కేంద్రాలకు అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈసారి మూడు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, తదనుగుణంగా గన్ని సంచులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లర్ల కొరకు బ్యాంకు గ్యారంటీ 100 శాతం ప్రక్రియ పూర్తి చేయాలని, జిల్లాలో 13 మిల్లులను గుర్తించడం జరిగిందని, ధాన్యం నిల్వ కొరకు అవసరమైన సామర్థ్యం గల గోదాములు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున ఇతర ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టి ధాన్యం అక్రమ రవాణాను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దండారి ముగింపు కార్యక్రమాలు

**కాసిపేట, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని సాలెగూడ గ్రామంలో ప్రతి ఏటా దీపావళి ముందు నుండి దండారి ఉత్సావాలను ఆదివాసీ అడవి బిడ్డలు తమ సంప్రదాయాలతో ప్రారంభించి పది రోజుల పాటు నియమ నిష్టలతో ఉత్సవాలను జరుపుకుంటారు. దండారి ఎత్మా సూర్ దేవులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 15000 వేల రూపాయల చెకులను పంపిణీ చేసిన సందర్భంగా సాలెగూడ గ్రామ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్కకి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం రోజున ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం లో సిడం జైతూ పటేల్, రాయిసిడం సోనేరావ్, పెందూర్ ప్రభాకర్, సిడం గణపతి, ఉయిక మోతిరం, కుద్మెత జల్లు, యువత, మహిళలు పాల్గొన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
బుధవారం 06 నవంబర్ 2024

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

**- కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలి**

**-ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య**

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. మంగళవారం సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్, తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, తహసిల్దార్ మల్లేష్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**సోన్, నవంబర్5 సూర్య మేజర్ న్యూస్:**

వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకులు కృష్ణ ఆదిత్యతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతుల నుండి సేకరించిన వరి ధాన్యాన్ని వెంటవెంటనే లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా కొనుగోలు దారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి వరి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్, సివిల్ సప్లై అధికారి కిరణ్ కుమార్, తాసిల్దార్ మల్లేష్, మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, కృష్ణ ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ**

# సాఫీగా జరిగేందుకు

**అవసరమైన చర్యలు చేపట్టాలి**

**- ఉమ్మడి ఆదిలాబాద్ -జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య.**

**నిర్మల్ నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు సంబంధించి దాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లు అభిలాష అభినవ్, రాజార్శి షా, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శ్యామలాదేవి లతో కలిసి ఆయన అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు, సేకరించిన ధాన్యం, కొనుగోలు కేంద్రాల్లోని వసతులు, తదితర వివరాలను




అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్, తేమ, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, సన్న వరి ధాన్యం నిర్ధారణ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వరి ధాన్యానికి సంబంధించి మద్దతు ధర, ఇతర వివరాలు తెలిపేలా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యము వెంటనే కేటాయించిన మిల్లులు, గోదాములకు తరలించాలని సూచించారు. ప్రతి గోదాంలో సిసిటీవీలను ఏర్పాటు చేయాలన్నారు. రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు వివరాలను అధికారులకు అందజేయాలన్నారు. ప్రత్యేక అధికారులంతా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని, కొనుగోలు జరుగుతున్న తీరును పరిశీలించి ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ధాన్యం అమ్మిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా బ్యాంకర్లు గ్యారెంటీ కల్పించాలని ఆదేశించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 287 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 1 లక్ష 35 వేల ఎకరాలలో వరి ధాన్యం పండించినట్లు తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సరిపడినన్ని తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్లతో సహా 40 శాతం అధికంగా సన్న వరి ధాన్యం నిర్ధారణ పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. ఇప్పటికే బ్యాంకు, రెవెన్యూ అధికారులు, రైస్ మిల్లర్లతో పలుమార్లు సమావేశం నిర్వహించడంతో పాటు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శ్యామల దేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, ఆదిలాబాద్ శిక్షణ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, నిర్మల్ ఆర్డిఓ రత్న కళ్యాణి, డి.ఎస్.ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బీసీ రిజర్వేషన్ల కోసం**

# ప్రత్యేక కమిషన్ ఏర్పాటు హర్షనీయం

**- బీసీ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ**

**మందమర్రి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్




ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీసీ కుల గణనకు కమిషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, కమిషన్ ఏర్పాటుకు కృషి చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కల్పించే రిజర్వేషన్లను నిర్ణయించే క్రమంలో ప్రభుత్వం కుల గణనకు శ్రీకారం చుట్టిందని, బుధవారం నుంచి చేపట్టనున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి కుల ప్రాతి ప్రాదికన చేపడుతున్న సర్వే లో బీసీ కులస్థులందరు పాల్గొని కుల గణనకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్య వేదిక నాయకులు బండారి రాజేశం, అంకం రాజ్ కుమార్, మడిపల్లి వెంకటేశ్వర గౌడ్, డాక్టర్ శంకరయ్య, గాజుల ప్రతాప్, సింగతి రంగనాథ్, దూలం రవి, కంది ప్రసాద్, బైరాజు శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో అద్భుత ప్రతిభ కనపరుస్తున్న తవక్కల్ విద్యార్థులకు ఘన సన్మానం

**రామకృష్ణాపూర్, నవంబర్ 05, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్‌లోని స్థానిక తవక్కల్ పాఠశాలలో గత 2 సంవత్సరాలుగా కరాటే లో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను తవక్కల్ విద్యా సంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఘనంగా సన్మానించారు. గత కొంత కాలంగా వివిధ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన 9వతరగతి విద్యార్థినులు మాధురి, శ్రీహర్షితలను, విష్ణుప్రియ 8వతరగతి, స్వస్తిక్ 7వ తరగతి, 6వ తరగతి విద్యార్థులు కృత్తికా, ధర్మతేజలను, 5వ తరగతి విద్యార్థులు శ్రీ వైష్ణవి, సాయి అనన్య లను, శ్రీ నిత్య 4వ తరగతి, అశ్విథ్ 1వతరగతి యు కె జి చదువుతున్న అన్నా ఈవెంజల లను తవక్కల్ విద్యా సంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులలో సమాజంలో ఆడవారిపైన, చిన్న పిల్లల పైన జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్, కరాటే లను నేర్పించాలని తెలియచేశారు. అందుకే తమ పాఠశాలల్లో చదువుతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని తెలియచేశారు. తక్కువ ఫీజులతో ఐ ఐ టి శిక్షణ అందిస్తున్నామని తెలియచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంత చక్కటి శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ జూల శ్రీనివాస్ సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్తులు పాల్గొన్నారు.



## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితోనే క్రీడలు ఆడాలి...జిఎం దేవేందర్



**మందమర్రి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితోనే క్రీడలు ఆడాలని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో డబ్లుపిఎస్ జిఏ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న కంపెనీ స్థాయి



ఫుట్ బాల్ టోర్నమెంట్ ను జిఎం ప్రారంభించి మాట్లాడుతూ క్రీడల ద్వారా ఉల్లాసంతో పాటు మానసిక ప్రశాంతత, దేహ దారుఢ్యం పెంపొందుతుందని, ప్రతి ఒక్కరు తమ నైపుణ్యాన్ని వెలికి తీసి నచ్చిన క్రీడల్లో రాణించాలని సూచించారు. కంపెనీ స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు కోల్ ఇండియా పోటీలలో పాల్గొని మెలుకువలు పాటిస్తూ తమ ప్రతిభను కనబరిచి విజయాలు సాధించి సింగరేణి సంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. రెండు రోజులపాటు జరగనున్న పోటీలలో సింగరేణి సంస్థలోని 11 ఏరియాలకు సంబంధించిన సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారని, పోటీల్లో గెలుపొందిన వారికి బుదవారం బహుమతి ప్రధానము చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఎఐ అధికారి పైడీశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, క్రీడల సమన్వయకర్త సీనియర్ పిఓ ఎం కార్తీక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ కార్పొరేట్ పాస్నెట్, స్పోర్ట్స్ సూపర్వైజర్లు జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, హెచ్ రమేష్, పి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ శివకృష్ణ, జనరల్ క్యాప్టెన్ సాక శ్రీనివాస్, సింగరేణి లోని అన్ని ఏరియాల క్రీడాకారులు, అధికారులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఆఫీస్ లో మూత్రశాలలు. త్రాగు నీటి. ఏర్పాటు చేయాలి ..సీపీఐ డిమాండ్

**- తహసీల్దార్. దిలీప్. కు వినతిపత్రం అందజేత**

**లక్షెట్టిపేట, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ లో గల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ డిమాండ్ చేసింది. మంగళవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాలయానికి మండలంలోని పలు గ్రామాల ప్రజలు వారి పనుల నిమిత్తం ఆఫీసుకు వస్తుంటారని , ఆఫీసులో కనీసం తాగునీరు, మూత్రశాలలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తగు చర్యలు తీసుకొన్నట్లయితే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి దేవవరం, రాచర్ల రవి కిరణ్, లింగాల భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.



### ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా

## రాపోలు విష్ణువర్ధన్ రావు

**- ట్రస్మా రాష్ట్ర కార్యవర్గంలో మంచిర్యాల జిల్లా నుండి పలువురికి చోటు**

**మందమర్రి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**



విద్యారంగ సమస్యల పట్ల రాపోలు విష్ణువర్ధన్ రావు చేసిన పోరాటాన్ని రాష్ట్ర కార్యవర్గం గుర్తించి ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. సోమవారం హైదరాబాదు చర్లపల్లిలో వివిధ జిల్లాలకు చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో నిర్వహించిన ట్రస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో మంచిర్యాల జిల్లాకు చెందిన రాపోలు విష్ణువర్ధన్ రావు ను ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి రాష్ట్రంలో చాలా చురుకుగా పాల్గొని, అనేక కార్యక్రమాలు ముందుండి నడిపించినందుకు గాను రాష్ట్ర కార్యవర్గం గుర్తించి మంచిర్యాల జిల్లాకు చెందిన కస్తూరి పద్మ చరణ్ ను రాష్ట్ర అడ్వైజర్ గా, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా యార్లగడ్డ బాలాజీ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా సురభి శరత్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అఖిలేందర్ సింగ్, రాం వేణు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాపోలు విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ తనకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అదేవిధంగా మంచిర్యాల జిల్లా నుండి పలువురిని రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, చీఫ్ అడ్వైసర్ యాదగిరి శేఖర్ రావు లతో పాటు 33 జిల్లాల పాఠశాలల కరస్పాండెంట్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సరైన వ్యక్తులకు సముచిత స్థానం కల్పించి గౌరవించినటువంటి ట్రస్మా రాష్ట్ర నాయకత్వానికి మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్ ప్రెసిడెంట్ లతో పాటు జిల్లాలోని ప్రతీ ఒక్క కరస్పాండెంట్ లు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి నుండి ఇంటింటి కుటుంబ సర్వే

**కౌతాల,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సామజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ను మన గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సర్వే ప్రతి రోజు మధ్యాహ్నం 1:00 గంట నుండి ప్రారంభం అవుతుంది. కావున గ్రామ ప్రజలు గ్రామస్తులు ఇట్టి సర్వేలో పాల్గొని మీ వివరాలు నమోదు చేసుకోవాలని ఈ ప్రకటన ద్వారా తెలియచేస్తున్నాము.అని పంచాయతి కార్యదర్శి సాయి ఒక ప్రకటన లో తెలిపారు నమోదు సమయంలో మీ యొక్క అన్ని రకాల ధ్రువ పత్రాలు అందుబాటులో ఉండేలా చూడగలరు. సర్వే నిర్వహించు అధికారులు మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించగలరని కోరారు.

## రైలు కిందపడి సింగరేణి కార్మికుడి ఆత్మహత్య

**మందమర్రి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

రైలు కిందపడి సింగరేణి కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రామాలయం ప్రాంతంలోని మూడో జోన్ కు చెందిన గురిజాల మొగిలి (60) రవీంద్రఖని రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా ఆరోగ్యం కుదుట పడకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు ఏరియాలోని కేకే ఉపరితల గనిలో ఈపి ఎలక్ట్రీషియన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థి మృతి ఘటనపై జిల్లా కలెక్టర్ సీరియస్

**- విధులలో నిర్లక్ష్యం వహించిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**



మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి షేక్ అయాన్ మృతి చెందడం బాధాకరమని, ఘటనకు సంబంధించి నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి షేక్ అయాన్ మృతి చెందడంతో ఘటనకు సంబంధించి ఆర్డిఓ రత్న కళ్యాణి ఆధ్వర్యంలో విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విచారణ కమిటీ నివేదిక ఆధారంగా విధుల్లో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రిన్సిపల్ ఎం.సంతోష్, ఉపాధ్యాయుడు టి. రమేష్, పీఈటీ పెంటన్న, హెల్త్ సూపర్వైజర్ సుజాత లను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందం ద్వార ప్రజలకు అవగాహన

**మందమర్రి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ అదేశాల మేరకు మందమర్రి సర్కిల్ సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారిచే సామాజిక అంశాలపై కళాప్రదర్శన ద్వార ప్రజలకు అవగాహన కల్పించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అందుగులపేట గ్రామంలో సోమవారం పోలీస్ కళాబృందం ద్వారా గాన నృత్య ప్రదర్శనతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై రాజశేఖర్ పాల్గొని సాంఘీక దురాచారాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, హత్యలు, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి, గుడుంబా, జూదం వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై, వివిధ చట్టాలపై గ్రామీణ ప్రజలను చైతన్య పరుస్తూ షీ టీమ్, డయల్ 100, అభయ యాప్ గురించి, సీసీ కెమెరాల ఆవశ్యకత, ఇతర రుగ్మతలపట్ల ఆట, పాటలు, నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివిపించాలని అన్నారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా, గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనిపించినా 100 కు డయల్ చేసి పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. మంత్రాలు, తంత్రాలు మూఢనమ్మకాలు నమ్మవద్దని తెలిపారు. గ్రామంలో చిన్నచిన్న తగాదాలకు పోయి జీవితం నాశనం చేసుకోవద్దని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. నేర రహిత గ్రామాలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై శ్రీనివాస్, ఏఎస్ఐ మాజీద్, పోలీస్ సిబ్బంది, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హాజరయ్యారు.

